AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 11 | బుధవారం 9, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321


# కొలువుల పండుగ



## DSC - 2024
**11,062** ఉపాధ్యాయ నియామకాలు

తేదీ
09 అక్టోబర్, 2024
04:00 PM

వేదిక
ఎల్బీ స్టేడియం,
హైదరాబాద్



నియామక పత్రాలు అందజేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి
**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి** గారు

## ప్రజాపాలనలో నెరవేరుతున్న యువత కలలు

**6,956** — 31 జనవరి, 2024
నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు

**441** — 07 ఫిబ్రవరి, 2024
సింగరేణిలో కారుణ్య నియామకాలు

**13,444** — 14 ఫిబ్రవరి, 2024
పోలీస్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, జైళ్ల శాఖ

**1,997** — 15 ఫిబ్రవరి, 2024
లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీజీటీలు

**5,192** — 04 మార్చి, 2024
లెక్చరర్లు, టీచర్లు, మెడికల్ సిబ్బంది

**687** — 26 సెప్టెంబర్, 2024
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు

**1,635** — 06 అక్టోబర్, 2024
లైబ్రేరియన్లు, పీఈటీలు, ఏఈఈలు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు

**కొలువుల తెలంగాణ.. యువత భవితకు చిరునామా!**

# నాంపల్లి కోర్టులో నాగార్జున వాంఙ్మూలం

### మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య–సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

# అబద్దాలు చెప్పడం మాని నిజాలు చెప్పండి

### చర్చకు వస్తారా అంటూ భట్టికి జగదీశ్ రెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ సుందరీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రిది ఒక మాట అయితే.. మంత్రివర్గానిది మరో మాటగా ఉందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీని ఏం చేయదలుచుకున్నారో ఇప్పటి వరకు చెప్పలేదు. లక్షా 50 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎవడు చెప్పాడు అంటుండు. ఎవడు చెప్పాలో వాడే చెప్పిండు.. రేవంత్ రెడ్డి చెప్పింది కూడా మంత్రులు మీకు తెల్వట్లేదు. చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..అని ప్రశ్నించారు. గూగుల్ మ్యాప్స్ మొదలైనప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఏమిటో చూద్దాం. భట్టి విక్రమార్క ప్రకటించిన జాబితా ప్రకారం అక్రమ నిర్మాణాలు కూల్చే దమ్ముందా..? కూల్చివేతలతో ఇప్పటికే రూ. వెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం కలిగింది. రూ. వందల కోట్లు కొల్లగొట్టి కడుపులు నింపుకోవాలనేది ఆలోచన. హుస్సేన్ సాగర్, మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా..? అని జగదీశ్ రెడ్డి కడిగిపారేశారు. మేము కట్టిన ప్రాజెక్టులతో నీళ్లివ్వడం చేత కావట్లే.. కరెంట్ ఇవ్వడం చేత కావట్లే, మంచి నీళ్లు ఇవ్వడం చేత కావట్లే. కానీ లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తాడంట అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళన కోసం నివాసిత ప్రజలను నిర్వాసితులుగా మార్చడం సరికాదని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ కట్టడాలను మేం చూపిస్తాం కూల్చుతారా..? మూసీపై చర్చకు సిద్ధమా.. అని భట్టి విక్రమార్కకు జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు.

# సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు

### ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండా డిఎస్సీ
### సిఎం రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు
### నేడు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలకు మందకృష్ణ పిలుపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిరసనలకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మందకృష్ణ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టరేట్ల వరకు ర్యాలీలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలి. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు.రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసిందని మందకృష్ణ ధ్వజమెత్తారు. మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. అసెంబ్లీలో ప్రకటించిన మాదిరిగా.. రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. వివేక్, వినోద్ ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా.. వంశీకి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ మారి వచ్చిన వివేక్ కుటుంబంలో రెండు సీట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి వాళ్లతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కడియం శ్రీహరిని తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డే చెప్పారని.. సిట్టింగ్ ఎంపీ అయిన పసునూరు దయాకర్‌కు టికెట్ రాకుండా అడ్డుకున్నారని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని విరుచుకుపడ్డారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండా ఎలాంటి నియామకాలు జరపవద్దని కోరామన్నారు. వర్గీకరణ లేకుండానే రేపు 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోల్పోకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారన్నారు. మాల సామాజికవర్గానికి చెందిన మల్లిఖార్జున్ ఖర్గే, కొప్పుల రాజు ఆగ్రహానికి గురై పదవి కోల్పోవాలా అని రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలతో అన్నారని ... అవసరమైతే త్వరలో ఆ ఎమ్మెల్యేల పేర్లు బయట పెడుతానని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్‌ను చూసి గర్వపడుతున్నానని.. దామోదర్ రాజనర్సింహను చూసి సిగ్గుపడుతున్నా అని అన్నారు. బీసీ సమావేశాలకు హాజరై కులగణన జరిగే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని పొన్నం ప్రభాకర్ గట్టిగా చెబుతున్నారన్నారు. బీసీల ప్రయోజనాల కోసం పొన్నం ప్రభాకర్ ధైర్యంగా మాట్లాడు తున్నారని చెప్పారు. మాదిగ కోటాలో మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ మాదిగల ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదని మండిపడ్డారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

### ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
### జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అ÷-దదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి

### ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం
### 90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం
### మరోమారు విపక్షపాత్రకు పరిమితమైన కాంగ్రెస్

**చండీఘర్, అక్షిత ప్రతినిధి :**

హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్.. హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాలైంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాలై.. కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా.. హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ.. జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.

# కాశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమికి సంపూర్ణ మెజార్టీ

### నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6
### ఒమర్ సిఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు. ఎన్‌సీ భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేకపోయింది. కేవలం 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీకి ఈసారి గట్టి దెబ్బ పడింది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు.జమ్మూకశ్మీర్‌లో ఓట్ షేర్ పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినట్టు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకటించింది. 25.64 ఓటింగ్ శాతాన్ని బీజేపీ దక్కించుకోగా, జేకేఎన్‌సీ 23.43 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 11.97 ఓటింగ్ షేర్ దక్కించుకోగా, జేకేపీడీపీకి 8.87 శాతం ఓటింగ్ షేర్ వచ్చింది.బారాముల్లా, గుల్‌మార్గ్, సోనావరి, కర్నాహ్, ట్రెహ్‌గావ్, లోలబ్, సోపోర్, ఉరి, బనిహాల్, గందెర్బల్, బుద్గాం, నౌషెరా, మెంథార్, పహల్గావ్, రాంబాన్, లాల్ చౌక్, హబ్బకదల్, హజ్రత్బల్, అనంత్ నాగ్ వెస్ట్, శ్రీగువ్వారా–బిజ్‌బెహర తదితర సీట్లు జేకేఎన్‌సీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ బండిపొర, సెంట్రల్ షా÷-టలెంగ్, దూరు, అనంతనాగ్, రాజౌరి, వాగూర–క్రీరి సీట్లలో గెలుపొందింది. బీజేపీ గెలిచిన సీట్లపై రియాసి, ఉదంపూర్ ఈస్ట్, ఉదంపూర్ వెస్ట్, చెనాని, బసోహ్లి, సాంబ, జమ్మూ ఈస్ట్ , జమ్మూవెస్ట్, నగ్రోట, కిష్త్వార్, జమ్మూ నార్త్, అక్నూర్, జస్రోటా, దోడా వెస్ట్, శ్రీ మాతా వైష్ణో దేవి తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్‌సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు తమ కూటమి నిరంతర పోరాటం సాగిస్తుందని చెప్పారు.

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

### యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం
### లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
### విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
### ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 11 | బుధవారం 9, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి

ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం




వార్తలు 2 లో

# కాశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమికి సంపూర్ణ మెజార్టీ



# ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

## సిఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగనుంది. డిఎస్సీ అర్థ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.



# నాంపల్లి కోర్టులో నాగార్జున వాంఙ్మూలం

మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి

వార్త 2లో

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

వార్త 2లో



# సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు

- ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండా డిఎస్సీ
- సిఎం రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలకు మందకృష్ణ పిలుపు

వార్త 2లో





# అబద్దాలు చెప్పడం మాని నిజాలు చెప్పండి

చర్చకు వస్తారా అంటూ భట్టికి జగదీశ్ రెడ్డి సవాల్

వార్త 2లో

## దండగమారి ప్రభుత్వంలో పస్తులే

# ...కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.



# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

- యథావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం
- లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
- విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
- ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష

వార్త 2లో



# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## పాలేరులో ఉచిత చేపపిల్లల పంపిణీ చేసిన పొంగులేటి

ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రాజెక్టులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వం పేదప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు.వరదల్లో కనివీని ఎరుగని రీతిలో ఇక్కడి ప్రజలు నష్టపోయారు. మత్స్యకారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంది. చేపల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా చేస్తుంది. ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో చేపపిల్లల పంపిణీ చేస్తుంది. మృత్యకారులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. రాజకీయ, ఆర్థికంగా ఈ సామాజికవర్గం అభివృద్ధి కావాలని సీఎం రేవంత్ ?ఆలోచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నం. మీ ఎమ్మెల్యేగా మీకు అండగా ఉంటా.. అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా' అని పొంగులేటి అన్నారు.



వార్త 4లో




# 10న ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మ

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ




ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం.జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్థం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం.ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభజిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి.పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియంత్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది.రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973-74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపోయింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవే శపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి.మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు.మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శాతంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండాల్సింది.

## తాగు నీటి ఇబ్బందులండొద్దు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజానీకానికి మెరుగైన తాగు నీరు అందించేందుకు గ్రామసహాయకులు పని చేయాలని ఆర్డబ్లుఎస్(మిషన్ భగీరథ) శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకట్ రెడ్డి, ఎండీ. అన్వర్ లు కోరారు. మంగళవారం ఆర్ డబ్లు ఎస్ నుండి నియమింపబడ్డ గ్రామ మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెయిన్, డెలివరీ పైప్ లైన్లు తరచుగా లీకేజీలను వెంటనే గమనించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. హ్యాండ్ బోర్లు చెడి పోతే మరమ్మతులు చేసే విధానం చూపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, ఏఇఇలు మౌనిక. ఉమామహేశ్వరి, సిబ్బంది క్రాంతికుమార్, మధు, బ్రహ్మాచారిలు పాల్గొన్నారు.

## మండల మొత్తం ధాన్యాన్ని మండల రైస్ మిల్లు లకే కేటాయించాలి

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

భుధన్ పోచంపల్లి మండలంలో వచ్చిన వరి ధాన్యాన్ని మొత్తం మండలంలో గల 11 రైస్ మిల్లులకే మండల ధాన్యాన్ని కేటాయించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రెవిన్యూ అదనపు జిల్లా కలెక్టర్ బెన్ శోనల్ కో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలు కోమిటి రెడ్డి చంద్రారెడ్డి కోట రామచంద్రారెడ్డి లు మాట్లాడుతూ వానాకాలం వరి కోతలు ప్రారంభమయ్యాయని ఐకెపి పిఎసిఎస్ ద్వారా ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని అదేవిధంగా మార్కెట్లో వచ్చిన మండల వ్యాప్తంగా ధాన్యాన్ని పోచంపల్లి మండలంలో మొత్తం 11 పర్బాయల్ రైస్ మిల్లులకే మండలానికి సంబంధించిన రైతుల ధాన్యాన్ని 11 మిల్లకే కేటాయించాలని వారు కోరారు గతంలో పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కొంత కేటాయించిన మిగతా ధాన్యాన్ని ఇతర మండలాలకు ఇతర జిల్లాలకు కేటాయించడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అక్కడి రైస్ మిల్లర్లు క్వింటాల్కు రెండు ధాన్యాన్ని కోతపెట్టారని దీనివల్ల రైతాంగం రైతులు తీవ్రమైన నష్టానికి గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు

# క్రీడలతో మానసిక ఉల్లాసం





## జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మంగళవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలసి వాలిబాల్ ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడలు అంతరించిపోతున్నాయన్నారు. శారీరక దారుఢ్యంతో పాటు మానసిక నైపుణ్యం పెంచే క్రీడలను యువకులకు నేర్పించాలన్నారు.తద్వారా యువకులు బలంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న విద్యార్థులను ఇలాంటి క్రీడలపై తమ దృష్టిని మళ్లించాలని తల్లి తండ్రులను, పాఠశాలలను కోరుతున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి జానయ్య,మాజీ ఎంపిటిసి రేణుక ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ కార్యదర్శి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ చేపూరి సత్యం, శ్రీధర్ రెడ్డి,పోలగాని సైదులు, కార్తీక్,నాగ చారి,నాగరాజు, గోపాల్, లక్ష్మారెడ్డి, సైదిరెడ్డి, సతీష్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పురపాలక పరిధి భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న శ్రీ నడిగడ్డ నాగుల ఎల్లమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆరంభించారు. వారికి ఆలయ కమిటీ పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన దేవి మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కామేశ్వరరావు, లక్ష్మణ్, భూషణ్, సోమరాజు, రాజు, గోపాల్, బాబీ, వంశీ కాలనీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు...



# 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

## భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం

## ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నె÷-లకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు
చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# తండ్రి కాబోతున్న అక్షర్ పటేల్

**అక్షిత ప్రతినిధి :**



టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తండ్రి కాబోతున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. తన భార్యతో కలిసి ఓ ఫోటోను షేర్ చేశాడు. ఈ 30 ఏళ్ల ఆల్ రౌండర్ అక్టోబర్ 7న సోషల్ మీడియాలో తన భార్య మేహా పటేల్ తమ మొదటి బిడ్డకు జన్మనివ్వబోతున్నాడనే వార్తను పంచుకున్నారు. అక్షర్ వీడియోకు "గొప్ప సంతోషం వస్తోంది" అని క్యాప్షన్‌ను జత చేశాడు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అక్షర్‌కు అభినందనలు తెలుపుతూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. జనవరి 2023లో వడోదరలో జరిగిన ఒక విలాసవంతమైన వేడుకలో డైటీషియన్ మేహాతో అక్షర్ వివాహం చేసుకున్నాడు. ఇటీవల, కపిల్ శర్మ షోలో కనిపించిన సమయంలో, అక్షర్ తనకు కు కొన్ని 'శుభ' రావచ్చని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పాడు. 'అవును, అలా జరగవచ్చు! నా ఫేవరెట్ హీరోయిన్ దీపికా పదుకొనే అని నేను ముందే చెప్పాను. ఆమె వైపు ఏదో మంచి జరిగింది కాబట్టి, నేను కూడా కొన్ని శు భవార్తలను పంచుకుంటాను' అని అక్షర్ షోలో చెప్పాడు. యూఎస్, కరేబియన్‌లలో జరిగిన %ు%20 ప్రపంచ కప్‌లో అక్షర్ అద్భుతంగా ఆడాడు. అటు బౌలింగ్‌లో ఇటు బ్యాటింగ్‌లో రాణించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ-ఫైనల్‌లో అతను భారతదేశం తరపున ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అతను 23 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసుకున్నాడు. అలాగే అతను 31 బంతుల్లో 47 పరుగులు చేసి భారత్ గెలుపు కీలక ప్రాత పోషించాడు.

# రిజ్వాన్ పేరిట అవమానకరమైన రికార్డు

**అక్షిత ప్రతినిధి :**

ముల్తాన్ టెస్టులో పాకిస్థాన్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మహ్మద్ రిజ్వాన్‌కు చాలా ఘోరం జరిగింది. ముల్తాన్‌లోని పటా పిచ్‌పై ఖాతా తెరవకుండానే ఈ ఆటగాడు ఔటయ్యాడు. రిజ్వాన్‌కు లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జాక్ లీచ్ పెవిలియన్ దారి చూపించాడు. ఈ ఆటగాడు 12 బంతులు ఆడాడు. అతని బ్యాట్ నుంచి ఒక్క పరుగు కూడా రాలేదు. ముల్తాన్ టెస్టులో సున్నాతో అవుటైన తర్వాత, రిజ్వాన్ తన పేరిట ఒక అవమానకరమైన రికార్డును కూడా సృష్టించాడు. స్వదేశంలో 12 బంతులు ఆడి ఖాతా తెరవడంలో విఫలమైన పాకిస్థాన్ తొలి వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిజ్వాన్ నిలిచాడు. పాకిస్థాన్ తరపున అత్యధిక బంతులు ఆడి ఖాతా తెరవని జాబితాలో వసీం బారీ అగ్రస్థానంలో ఉన్నాడు. 1973లో ఆస్ట్రేలియాపై 13 బంతుల్లో కూడా ఖాతా తెరవలేకపోయాడు. కమ్రాన్ అక్మల్ విదేశీ గడ్డపై రెండుసార్లు 13 బంతుల్లో డకౌట్ చేసిన రికార్డును కూడా సృష్టించాడు. అయితే పాకిస్తాన్‌లో 12 బంతులు ఆడిన తర్వాత డకౌట్ అయిన మొదటి వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిజ్వాన్. ఇంగ్లండ్‌పై మహ్మద్ రిజ్వాన్ సున్నాతో ఔట్ అయిన వెంటనే, అభిమానులు అతనిని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ముల్తాన్ పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉన్నందున అభిమానులు కూడా కోపంగా ఉన్నారు. అక్కడ నసీమ్ షా కూడా 33 పరుగులు చేసి బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతనికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మరోవైపు రిజ్వాన్ చాలా బ్యాడ్ షాట్ ఆడుతూ వికెట్ కోల్పోయాడు. జాక్ లీచ్ వేసిన బంతిని మిడ్ ఆఫ్ ఓవర్లో ఫోర్ కొట్టేందుకు రిజ్వాన్ ప్రయత్నించాడు. కానీ, బంతి నేరుగా క్రిస్ వోక్స్ చేతిలోకి వెళ్లింది. రిజ్వాన్ మాత్రమే కాదు, బాబర్ ఆజం కూడా ముల్తాన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆడలేదు. బాబర్ 30 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు మ. క్రిస్ వోక్స్ చేతిలో ఎల్‌బిడబ్ల్యుగా ఔటయ్యాడు. మరోవైపు సౌద్ షకీల్ 82 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ షాన్ మసూద్ అత్యధికంగా 151 పరుగులు చేశాడు. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ కూడా 102 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.



# న్యూజిలాండ్‌తో టెస్ట్‌ల సిరీస్‌కు సిద్ధమైన టీమిండియా

## నితీష్ కుమార్ రెడ్డిని ఎంపిక చేసే ఛాన్స్

**అక్షిత ప్రతినిధి :**

బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 16 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయం సాధించడం టీమిండియాకు కీలకం. డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్ దక్కాలంటే తదుపరి 8 టెస్ట్‌ల్లో టీమిండియా 3 విజయాలు సాధించాలి. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు న్యూజిలాండ్‌తో సిరీస్ టీమిండియాకు సన్నాహకంగా ఉండనుంది. ఆస్ట్రేలియా పర్యటనను దృష్టిలో పెట్టుకొనే న్యూజిలాండ్ సిరీస్‌కు భారత జట్టును సెలెక్టర్లు ఎంపిక చేయనున్నారు. మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. చీలమండ గాయం, సర్జరీతో దాదాపు ఏడాదిగా షమీ జట్టుకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో ఫైనల్ రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. ఫిట్‌నెస్ టెస్ట్‌లు క్లియర్ చేస్తే టీమిండియాకు ఎంపికవ్వనున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే షమీని భారత జట్టుకు ఎంపిక చేస్తామని, అతని విషయంలో తొందరపాటు నిర్ణయం తీసుకోమని ఓ బీసీసీఐ అధికారి వెల్లడించాడు. షమీ మరోసారి గాయపడ్డాడని వార్తలు రాగా.. అతను ఘాటుగా స్పందించాడు. అసత్య వార్తలంటూ కొట్టిపారేసాడు. ఈ క్రమంలోనే షమీ రీ ఎంట్రీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరో వైపు మహమ్మద్ సిరాజ్ తడబడుతుండటంతో షమీ ఎంట్రీతో టీమిండియా పేస్ బలం పెరుగుతుందనే అభిప్రాయం కలుగుతోంది. సేమ్ టీమ్ కొనసాగింపు.. ఒకవేళ షమీ.. న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికవ్వకపోతే... నవంబర్ చివర్లో సౌతాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. మొత్తానికి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి షమీని ఎంపిక చేయాలనే ప్రయత్నాల్లో బీసీసీఐ ఉంది. ఇక షమీ వ్యవహారం మినహా జట్టు ఎంపికలో ఎలాంటి సమస్యలు సెలెక్టర్లకు లేవు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడిన జట్టునే దాదాపు కొనసాగించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటింగ్ విభాగం బాధ్యతలు మోయనుండగా.. వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్ ఎంపికవ్వనున్నారు. బౌలింగ్ విభాగంలో మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్‌దీప్ కొనసాగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్ ఎంపికవ్వనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. ఎక్స్‌ట్రా పేసర్ యశ్ దయాల్‌ను కొనసాగించవచ్చు. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని ఈ సిరీస్‌కు ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనకు బెంచ్ బలాన్ని పెంచాలనే యోచనలో ఉన్న టీమిండియా..

# బ్యాంకుల్లో పైసల్లేవ్.. డిపాజిట్లు తగ్గడానికి కారణం ఏంటి?

## మారిన సగటు మదుపరి పొదుపు ఫండ్లవైపే భారతీయుల చూపు

**న్యూఢిల్లీ,**

దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద కష్టమే వచ్చిపడింది. డిపాజిట్లు లేక ద్రవ్యలభ్యత కరువైపోయింది మరి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన పరిశోధనాత్మక నివేదిక.. భారతీయ బ్యాంకులు ఎదుర్కొంటున్న నగదు కొరత, పడిపోతున్న డిపాజిట్లకు అద్దం పడుతున్నది.

### రూ.0.95 లక్షల కోట్లకు పతనం

దేశీయ బ్యాంకుల్లో నగదు లభ్యత గరిష్ఠంగా రూ.2.86 లక్షల కోట్ల నుంచి రూ.0.95 లక్షల కోట్ల కనిష్ఠానికి దిగజారినట్టు యూనియన్ బ్యాంక్ రిసెర్చ్ రిపోర్టు చెప్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో బ్యాంకులకు దిశా-నిర్దేశం చేసినప్పటికీ పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు కనిపించకపోవడం గమనార్హం. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. పదేపదే బ్యాంకుల్లో తరిగిపోతున్న ద్రవ్యలభ్యతపై హెచ్చరికలు చేశారు. చివరకు ఆర్బీఐ కూడా డిపాజిట్ల వృద్ధిపై బ్యాంకులు దృష్టి పెట్టాలని, లేకపోతే సమస్యలు తప్పవని హెచ్చరించింది. ఈ ఏడాది ఆగస్టు 2న బ్యాంకుల్లో రూ.2.56 లక్షల కోట్లుగా ఉన్న ద్రవ్య లభ్యత.. 16న రూ.1.55 లక్షల కోట్లకు పడిపోయింది. 28న ఇది రూ.0.95 లక్షల కోట్లకు దిగజారింది.

### ఇదీ సంగతి..

బ్యాంకుల్లో ఎఫ్‌డీ అంటే సురక్షితమైన పెట్టుబడి. గృహస్తులు, సీనియర్ సిటిజన్లు, ఇన్వెస్టర్ల ఆసక్తి ఎఫ్‌డీలపైనే. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. రిస్క్ ఉన్నప్పటికీ అధిక రాబడులనిచ్చే మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపైనే దేశీయ మదుపరుల చూపు పడుతున్నది. మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్‌ల్లోకి గృహస్తులు తమ సేవింగ్స్‌ను పెద్ద ఎత్తున తరలిస్తున్నారని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా చెప్పారు. ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు తక్కువగా ఉండటమే ఇందుకు కారణం. వీటితో పోల్చితే స్టాక్ మార్కెట్ ఆధారిత మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో 2-3 రెట్లు రాబడులు ఎక్కువగా వస్తుండటంతో అంతా ఆవైపే వెళ్తున్నారు. కానీ మార్కెట్లు నష్టపోతే ఇన్వెస్టర్లకూ నష్టాలు తప్పడం లేదు. అయినప్పటికీ ఓవరాల్‌గా లాభాలే కనిపిస్తుండటంతో అంతా ఎఫ్‌డీలకు బదులుగా మ్యూచువల్ ఫండ్లకే ప్రాధాన్యతనిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### కఠిన చర్యలున్నా..

హై రిస్క్‌తో కూడిన పెట్టుబడుల వైపే దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్లు అడుగులు వేస్తుండటంతో మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. ఈ పోకడకు బ్రేకులు వేసేందుకు కఠిన చర్యల్నే చేపడుతున్నది. ముఖ్యంగా ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) ట్రేడింగ్‌లో పెట్టుబడులపట్ల నిబంధనల్ని కఠినతరం చేసింది. అయితే డిపాజిటర్లను ఆకర్షించేందుకు బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచాలన్న అభిప్రాయాలు వస్తున్నాయి. కానీ అదే జరిగితే రుణాలపై వడ్డీరేట్లనూ పెంచాల్సి వస్తుందని బ్యాంకర్లు బదులిస్తున్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## బిజినెస్..

# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు.. ఆరు రోజుల్లో 9 లక్షల కోట్లు ఆవిరి

## ఆరు సెషన్లలో 5,100 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

**ముంబై,**

వరుసగా ఆరో రోజూ కూడా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. బ్లూచిప్ సంస్థల షేర్లలో అమ్మకాలు పోటెత్తడం, అంతర్జాతీయ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోవడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి. ఒక దశలో వెయ్యి పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ ఇంట్రాడేలో 81 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. చివరకు 638.45 పాయింట్లు నష్టపోయి 81,050 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ కూడా 218.85 పాయింట్లు కోల్పోయి 25 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు 24,795.75 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరుల సంపద లక్షల కోట్ల స్థాయిలో కరిగిపోయింది. వరుసగా ఆరు సెషన్లలో సెన్సెక్స్ 4,521.85 పాయింట్లు లేదా 5.28 శాతం నష్టపోవడంతో మదుపరులు ఏకంగా రూ.9 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీ మార్కెట్ విలువ రూ.8,90,153.84 కోట్లు కరిగిపోయి రూ.4,51,99,444.70 కోట్ల(5.38 ట్రిలియన్ డాలర్లు) వద్దకు పడిపోయింది. అంతకుముందు రూ.4,60,89,598.54 కోట్లు (రూ.5.49 ట్రిలియన్ డాలర్లు) గా ఉన్నది.



# వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి...!జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా....!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు.మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రైజ్వాన్ బాషా వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలుకొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, ఇందులో దాదాపుగా 55 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు.అలాగే జిల్లాలో 180 దొడ్డు రకం, 116 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారుఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి జె ఎన్( సి - కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికి జె ఎన్ ( ఎస్ - సన్నాలు) 1, 2, 3, 4.... అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారుఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారుఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమ శాతం 17గా ఉండాలని, వానల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఆర్డిఓ వసంత, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, డీఎం సివిఎస్ హాతీరాం, ఇతర సంబంధిత అధికారులు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

దేవి నవరాతుల్లో భాగంగా మంగళవార బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ మరియు చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ నందు నెలకొల్పిన అమ్మవారి మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, రాజిరెడ్డి ,సుమన్ గౌడ్ ,రవి ముదిరాజ్, శ్రీనాధ్, సదానంద్ రెడ్డి, రాఘవేంద్రరావు, సతీష్,చరణ్, ఉమ మహేశ్వర్ మరియు పలువురు నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న కలెక్టరేట్ లో బతుకమ్మ సంబురాలు...!జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 9న సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొనాలని, వివిధ శాఖల వారీగా పేర్చిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్య ప్రమాదవశాత్తు కొన్ని నెలల క్రితం మరణించగా అతనికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన అతనికి పార్టీ రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును పంపివ్వడం జరిగింది.చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో అతని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది అలాగే ఆ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఆయన వెంట టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ బాలగోని నరసింహ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీశైలం, మోటే నరేష్,నాయకులు ఆవుల శ్రీధర్,గుజ్జల సంజీవరెడ్డి,వీరమల్ల వెంకటేశం, కొండగడప చింటూ,బోయపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా గుత్తికొండ సుదర్శన్ రెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రోగ్రెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా మిర్యాలగూడ నివాసి ఉపాధ్యాయుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదారాబాద్ శామీర్ పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో పిఆర్టియు నూతన శాఖను ఎన్నుకున్నారు. సుదర్శన్ రెడ్డి యన్ యస్ పి క్యాంపు మిర్యాలగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషిచేస్త అన్నారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షుడు మునగాల రాంరెడ్డి ,ప్రధాన కార్యదర్శి అనుముల సైదిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్యూటి మీట్ పోటీల ద్వారా వృత్తిలో నైపుణ్యం సాధించవచు..వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

డ్యూటీ మీట్ పోటీల్లో పాల్గొనడం ద్వారా పోలీస్ అధికారులు తమ వృత్తిలో మరింత రాణించగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇటీవల రెండురోజల పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో నిర్వహించిన జోనల్ పోలీస్ డ్యూటీ మీట్లో విజయం సాధించిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పతకాలను బహుకరించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ కమిషనరేట్, ఖమ్మం,కమిషనరేట్,భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ఈ నెల మూడవ తేది నుండి మూడు రోజుల పాటు వరంగల్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో నిర్వహించబడ్డాయి. అధికారులు రోజువారి నిర్వహించే విధులుకు సంబంధించి 18 విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పతకాలనుఅందజేసారు. ఈ పోటీల్లో రాణించిన అధికారులున హైదరాబాద్లో ఈ నెలలో జరిగే తొలి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్కు పోటీలో పాల్గొన్నాంటారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వృత్తిలో నైపుణ్యం సాధించడం ద్వారా నేరస్థులను గుర్తించడం సులభం కావడంతో పాటు నిందితులకు శిక్షలు పడుతాయని, ఆలగే బాధితులను న్యాయం చేసినవారమవుతామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సంజీవ్,సురేష్ కుమార్, ఎసిపిలు అనంతయ్య,సురేంద్రతో పాటు ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్ కు రామన్నపేట డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండ ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ మద్దిలేటి ఆధ్వర్యంలో లో జరిగిన ఎంపిక పోటీలలో రామన్నపేట డిగ్రీ కళాశాలలో ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థి లింగస్వామి ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ కి ఎంపిక కావడం జరిగింది. ఇది మహారాష్ట్రలో నవంబర్ 12 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా లింగస్వామిని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం అభినందించడం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జెసి బాబు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ నీలిమ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం అనిత, హరి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# డి.యస్.సి-2024 లో ఉద్యోగం సాధించిన ఆకులపెల్లి మౌనిక

వరంగల్, అక్షిత బ్యూరో:

ఖిలా వరంగల్ తిమ్మాపూర్ హవేలీ ప్రాంతానికి చెందిన బాబుకన్నయ కళావతి దంపతుల కుమార్తె ఆకులపెల్లి మౌనిక, డియస్సి 2024 లో, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో వరంగల్ జిల్లా నుంచి 6 వ ర్యాంక్ సాధించి ఓపెన్ కేటగిరీ లో ఉద్యోగాన్ని పొందింది. . తల్లిదండ్రులు తన భర్త జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు ప్రోత్సాహంతోనే ఈ ఉద్యోగం సాధించానని మౌనిక తెలిపారు .తను ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు హర్షం వ్యక్తంచేశారు.



# ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...





**జనగామ, అక్షర ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది ఘనంగా. బతుకమ్మ వేడుకలు పాల్గొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయినటువంటి బతుకమ్మ వేడుకలో మహిళా డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని తీరొక్క తొమ్మిది రకాల పూలతో బతుకమ్మని పేర్చి పూజించే ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మనం రాష్ట్ర పండుగ బతుకమ్మ ను మన రాష్ట్ర సాంప్రదాయ ఆచార వ్యవహారాలను భావితరాలకు అందజేయాలనే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో డాక్టర్లు సృజన డాక్టర్ మానస డాక్టర్ దీప్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ ఝాన్సీ రెడ్డి డాక్టర్ రమ్య, స్టాఫ్ నర్స్ రోహిణి, స్టాఫ్ నర్స్ జ్యోతి, స్టాఫ్ నర్స్ జయశ్రీ, స్టాఫ్ నర్స్ శ్వేత, స్టాఫ్ నర్స్ కవిత, సి. హెచ్.ఓ జంగమ్మ, అనురాధ, లలిత, ఆశ వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్) సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి...!జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కూడా పరిధిలోని చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్ మండలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియపై తహసిల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, రెవెన్యూ, నీటి పారుదల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుడా ( కూడా) పరిధిలోని ఈ మూడు మండలాల (చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్) ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు మొత్తం (7433) వచ్చాయని, ఇందులో భాగంగా (633) సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలిన (6800) పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామాలు, మండలాల వారీగా ట్రాకింగ్ షీట్ ఏర్పాటు చేసుకోవాలని, మండల స్థాయిలో యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని, సర్వే నంబర్ ల వారీగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈడీఎం గౌతమ్ రెడ్డి, మూడు మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# లింగ సెకండాఫ్ మొత్తం మార్చేశారు

## దర్శకుడు కెఎస్ రవికుమార్ సంచలన వ్యాఖ్యలు

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ పై దర్శకుడు కె.ఎస్.రవికుమార్ ఆరోపణలు చేశారు. తమ కాంబోలో వచ్చిన 'లింగ' ఎడిటింగ్‌లో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారని అన్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవికుమార్ ఆ సినిమా పరాజయం గురించి మాట్లాడారు. ఎడిటింగ్ విషయంలో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారు. సీజేఐ (కంప్యూటర్ గ్రాఫిక్స్)కు నాకు ఏమాత్రం సమయం ఇవ్వలేదు. సెకండాఫ్ మొత్తాన్ని ఆయన మార్చేశారు. అనుష్కతో ఉండే ఒక పాట, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్‌ను తొలగించేశారు. కృతిమంగా ఉండే బెలూన్ జంపింగ్ సీన్ యాడ్ చేశారు. 'లింగ'ను గందరగోళం చేశారని రవికుమార్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.కె.ఎస్.రవికుమార్‌కు కోలీవుడ్‌లో దర్శకుడిగా మంచి పేరు ఉంది. రజనీకాంత్‌తో ఆయన గతంలో 'ముత్తు', 'నరసింహ' చిత్రాలు తెరకెక్కించి విజయాన్ని అందుకున్నారు. వీరిద్దరి కాంబోలో 2014లో వచ్చిన చిత్రమే 'లింగ'. భారీ బడ్జెట్‌లో యాక్షన్ కామెడీ ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. రజనీకాంత్ ద్విపాత్రాభినయంలో కనిపించారు. సోనాక్షిసిన్హా, అనుష్క కథానాయికలు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలుచేసింది. మంచి వసూళ్లు రాబట్టినప్పటికీ పరాజయం అందుకుంది. ఈ సినిమా ఫలితం గురించి 2016లో రవికుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మా సినిమా రూ.150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అది అంత సులభం కాదు.



# కరణ్ జోహార్, సంజయ్ లీలా భన్సాలి వీరిద్దరి సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలనుంది

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. కరణ్ జోహార్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా



ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటానని చెప్పారు.





# యుఫోరియాలో భూమిక కీలక పాత్ర

టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కాంపౌండ్ నుంచి కొత్త సినిమా వస్తుందని తెలిసిందే. యుఫోరియా టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ షార్ట్ టైటిల్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి చాలా కాలానికి ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. మళ్లీ 2 దశాబ్దాల తర్వాత కాంబినేషన్ రిపీట్ కాబోతుంది. ఒక్కడు డైరెక్టర్ గుణ్ శేఖర్, హీరోయిన్ భూమిక మరోసారి ఈ సినిమాకు కలిసి పనిచేస్తున్నారు. యుఫోరియాలో భూమిక కీలక పాత్రలో నటిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్టర్‌ను షేర్ చేస్తూ పరోక్షంగా ఈ విషయంపై హింట్ ఇచ్చేసిందని తెలుస్తుండగా.. భూమిక ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది సస్పెన్స్ నెలకొంది. భూమిక చివరగా అనుపమ్ పరమేశ్వరన్ లీడ్ రోల్ పోషించిన సినిమాలో నటించింది. గుణశేఖర్ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సరికొత్త కథాంశంతో యూత్ ఫుల్ సోషల్ డ్రామాగా సమకాలీన సామాజిక సమస్యల నేపథ్యంలో యుఫోరియా తెరకెక్కిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.




# 25న వస్తున్న పొట్టేల్ మూవీ

వకీల్‌సాబ్ ఫేం, టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, టీజర్‌లు తెగ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు.

# సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## పూలను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ది... మునిసిపల్ ఛైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్



కోదాడ అక్షిత ప్రతినిధి

బతుకమ్మ పండుగ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలని కోదాడ మునిసిపల్ ఛైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. మంగళవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లో ఏడవ రోజు బతుకమ్మ వేడుకలు ప్రారంభించి మాట్లాడారు.పూలను దేవతలు గా భావించి పూజించే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు. ప్రపంచ దేశాల్లో సహితం బతుకమ్మ పండుగ జరుగుతుందంటే పండుగ గొప్ప తనం ఎంతో ఉందన్నారు.బతుకు నిచ్చేది బతుకమ్మ పండుగ అన్నారు.మునిసిపల్ పాలక వర్గం బతుకమ్మ ఆట.. పాట కు మహిళలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. చిన్నారి చామర్తి సితార బతుకమ్మతో వచ్చి చేసిన అల్లరి పలువులని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ రమాదేవి,మహిళా నాయకులు నూనె సులోచన, చందా నిర్మల శైలజా, కౌన్సిలర్ లు ఉన్నారు.

# కమిషనర్ మహంతి కి ధన్యవాదాలు తెలిపిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

నగరంలో శ్రీ గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి ని మరియు జాయింట్ కమిషనర్ శ్రీ జోయెల్ డేవిస్ ని కలిసి వారిని శాలువతో సత్కరించి , వారికి ధన్యవాదాలు తెలిపిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ , సైబరాబాద్ కమిటి అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

## సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం
## స్క్రాప్ పాలసీ అధ్యయనంతో ఇక్కడా అమలు
## ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్
## రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి..

రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు. 'ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# ఈ ఫలితాలు బిజెపికి ప్రత్యేకం

## హర్యానా ప్రజలు, కార్యకర్తల కృషి అమోఘం
## కాశ్మీర్ ప్రజలకు కూడా కృతజ్ఞతలు
## కాంగ్రెస్ రాజకీయాలపై మోడీ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఆ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. మంగళవారం వెలువడిన హర్యానా ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లు కైవసం చేసుకుని మెజారిటీకి అవసరమైన 46 సీట్లను సునాయాసంగా దాటింది. దీంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు వెల్లవెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హర్యానా ప్రజలకు సామాజిక మాధ్యమంలో వరుస పోస్టుల్లో మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వడం ద్వారా హర్యానా ప్రజలు మరోసారి తమ సత్తాను చాటుకున్నందుకు కృతజ్ఞతలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసే ప్రసక్తి లేదని భరోసా ఇస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో ఇంతటి ఘన విజయానికి అంకితభావంతో అవిశ్రాంతంగా కృషి చేసిన పార్టీ కార్యకర్తలందరికి ఆయన అభినందలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి ఎజెండాను కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లడం కూడా పార్టీ విజయానికి ఒక కారణమని ప్రశంసించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల సరళిని హరియాణా ఎన్నికలు తారుమారు చేశాయి. ఈ ఫలితాలు భాజపాను మరోసారి అధికార పీఠమెక్కించాయి. వరసగా మూడోసారి కాషాయ పార్టీ సాధించిన విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలేయదన్నారు. హరియాణాలో సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి. మూడోసారి కూడా భాజపాను గెలిపించిన హరియాణా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త ఎంతో శ్రమించారు. దీని ఫలితంగానే కాషాయ పార్టీ మరోసారి నెగ్గింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలి పెట్టదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఫలితాలపై స్పందించిన ప్రధాని.. ఎన్సీకి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సభలో మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ తీరును ఏకి పారేశారు. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఈ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తున్నాయి. ఇక్కడి ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్సీకి నా అభినందనలు. కేంద్రపాలిత ప్రాంతంలో భాజపా పని తీరు పట్ల గర్వపడుతున్నా. జమ్మూకశ్మీర్ సంక్షేమం కోసం కృషి చేస్తాం' అని ప్రధాని హామీ ఇచ్చారు.కాగా.. జమ్మూకశ్మీర్‌లో అధికార పీఠం నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికి సొంతమైంది. ఎన్సీ ఇప్పటివరకు 42 స్థానాలను గెలుచుకోగా.. కాంగ్రెస్ 6 సీట్లను సొంతం చేసుకొంది. 29 చోట్ల భాజపా గెలుపొందింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో భాజపా పని తీరుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తల కృషిని కొనియాడారు.







Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 09 అక్టోబర్ 2024 పేజీలు : 8



## దసరా పండగకు ప్రత్యేక బస్సులు




వార్త 8లో

# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలు అందించాలి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- భారీ వర్షాలు, వరదల సందర్భంగా మెరుగైన సేవలు అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఉపముఖ్యమంత్రి




వార్త 2లో

విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనందిచాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్ శాఖ పనితీరుపై విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

వార్త 8లో



## భూగర్భ డ్రైనేజీ పైపులైను నూతన నిర్మాణం చేపట్టాలని వినతి

వార్త 8లో

## వజ్రమ్మ కుటుంబానికి భాస్కర్ రావు పరామర్శ

**మాడుగులపల్లి, అక్షిత న్యూస్ :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో మాడుగులపల్లి మండలంలో ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు మిర్యాల మధుసూదన్ తల్లి వజ్రమ్మ (95) మృతి చెందారు. వృద్ధాప్యం కారణంగా ఆమె మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వజ్రమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండీ మోసిన్ అలీ, మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, జెర్రిపోతుల రాములు గౌడ్, ఇంద్రారెడ్డి, కోటిరెడ్డి, నరేందర్ రెడ్డి, కూరెళ్ళ వెంకటాచారి, మారుతి వెంకటరెడ్డి, ఉన్నారు.



## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని శాలిగౌరారం మండల ప్రత్యేక అధికారి చరితా రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల పరిషత్తు కార్యాలయం లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చరితా రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కలిపించాలన్నారు. ధాన్యం లో తాలు, మట్టి లేకుండా రైతులు తీసుకరావాలని కోరారు. అన్ని గ్రామాల్లో హరిత హారం లో భాగంగా మొక్కలను విరివిగా నటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, ఏపీఎం జానకి, ఏపివో గంగమ్మ,ఐకెపి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



## గణపతి యూత్ దుర్గాదేవి వద్ద సామూహిక అన్న ప్రసాద వితరణ

వార్త 8లో

# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలు అందించాలి

**-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-భారీ వర్షాలు, వరదల సందర్భంగా మెరుగైన సేవలు అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఉపముఖ్యమంత్రి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనందిచాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్ శాఖ పనితీరుపై విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ఎంత ఉన్న అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా అందించామని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు వరదల సమయంలో అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్లల్లో పనిచేసిన ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని ఆభినందించారు. ఆపత్కాల సేవలు వేల కట్టలేవని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యలకు స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఉందని ప్రభుత్వ దృష్టికి సమస్యలు ఉంటే తీసుకురావాలని అన్నారు. రాబోయే భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని 2029-2030 వరకు గ్రీన్ ఎనర్జీ 20,000 మెగా వాట్ల ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక లను సిద్ధం చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి కావాల్సిన బడ్జెటును పెట్టుకొని ముందుకు పోతున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల పై లోడ్ భారం పడకుండా కావాల్సిన ట్రాన్స్ఫార్మలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గృహ జ్యోతి కి సంబంధించి 200 యూనిట్ ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఉమ్మడి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 26 లక్షల వినియోగదారులకు లబ్ది చేకూరిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రైతులకు పంటతో పాటు పవర్ తో ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ ప్లాంట్ లు పెడుతున్నామని పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా మధిర లోని సిరిపురం ను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామంలోని ఇళ్లకు కూడా సోలార్ ప్యానల్స్ పెట్టి సోలరైజేషన్ గ్రామంగా తీర్చిద్దిద్దాలని అన్నారు. సోలార్ గ్రామాలుగా పైలట్ ప్రాజెక్ట్ క్రింద మధిర సిరిపురంతో పాటు కొడంగల్ అచ్చంపేటల్లో కూడా సౌర విద్యుదీకరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి తలసరి ఆదాయం పెరగాలని అందుకు నాణ్యమైన కరెంట్ అందించడంలో కీలకమైన పాత్ర విద్యుత్ శాఖదని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి పోలం బాట కార్యక్రమం చేపడుతున్నారని వంగిన పోల్ లు వదులుగా వ్రేలాడుతూ ఉన్న లైన్ లు ఉండకూదని అన్నింటిని సరిచేయాలని సూచించారు. కరెంట్ పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రాణం చాలా విలువైనదని ఉపముఖ్యమంత్రి అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల షెడ్ లను తనిఖీ చేయాలనీ మరల ట్రాన్స్ఫార్మర్ల ఫైల్యూర్లు ఉండకూడదని ఉపముఖ్యమంత్రి అన్నారు. లైన్ మెన్ లకు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటాయని వారి ప్రవర్తన బాగుండాలని అప్పుడే ప్రజలతో సత్ సంబంధాలు మెరుగు పడుతాయని, వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా శిక్షణ అందిపుచ్చుకుని ముందుకు పోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి ఆధునిక సాంకేతిక తర్ఫీదు అందించాలని ఇందుకు శిక్షణ కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు శిక్షణ తోనే మరింత అభివృద్ధిలోకి వెళతామని చెప్పారు. విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించామని, ఖాళీలను పూర్తి చేయడానికి త్వరలో నియామక ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు విద్యుత్ చాలా అవసరం కనుక నిరంతరం వాటిపై పర్యవేక్షణ ఉండాలని, ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎటువంటి విద్యుత్ ఫిర్యాదులకైనా 1912 కి ఫోన్ చేయాలనీ ప్రజలను కోరారు. విద్యుత్ శాఖ ఉద్యోగస్తుల పిల్లల గురించి ఒక ఫథకాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు.

సమీక్ష లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటివల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ శాఖకు రూ. 30 కోట్ల నష్టం వాటిల్లిందని , అర్థరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్ళల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేశామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు చాలా వరకు తగ్గించామని ఆయన అన్నారు. తండాలలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి అన్నారు. ఓవర్ లోడ్ ఉన్న చోట 43% సామర్థ్యాన్ని పెంచామాని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రత్యమ్నాయ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటెర్లింకింగ్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజా వాణి ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రేక్ డౌన్ లు నెలకొన్నప్పుడు వెంటనే పున్నరుద్దరించడానికి రియల్ టైం డాటా అక్విజిషన్ ద్వారా సమాచారం వెంటనే సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే పున్నరుద్ధరణ చర్యలు చేపడతారని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో ఆత్యంత ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. విద్యుత్ వినియోగం అనుగుణంగా ట్రాన్స్ఫార్మల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పంట పొలాల్లో వంగి పోయి ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చాలని అన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన క్రింది స్థాయి సిబ్బంది స్పందించాలని ఈ సందర్భాంగా కలెక్టర్ సూచించారు. లైన్ మెన్ ల పని తీరు పై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. అనంతరం సిఎండి భారీ వర్షాలకు ఆర్ధరాతి సైతం లెక్కచేయకుండా మెరుగైన సేవలు అందించిన అధికారులకు మెమెంటో ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ మాలోతు రాందాస్ నాయక్ ఇంఛార్జ్ డైరెక్టర్(హెచ్ ఆర్ డి) బి. ఆశోక్ కుమార్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టి. సదర్ లాల్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి, ఇంఛార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, సీజియంలు కె రాజుచౌహాన్ కె. కిషన్ కె.ఎన్. గుట్ట, బికం సింగ్, సర్కిళ్ల ఎస్ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీరేశంకు స్వాగతం పలికిన రాజిరెడ్డి



**నల్గొండ అక్షిత ప్రతినిధి**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంకు చేరుకున్న ఎమ్మెల్యే వీరేశం కి గంగుల రాజిరెడ్డి స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రత కోసం పైసాబజార్ 'షీల్డ్' ప్రారంభం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వినియోగదారుల భద్రతను పెంచడమే లక్ష్యంగా 'షీల్డ్'ను ప్రారంభించామని పైసాబజార్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ముఖేష్ శర్మ తెలిపారు. అన్ని సేవలు, ఎండ్ పాయింట్లు, అత్యాధునిక అంతర్గత పరిష్కారం కోసం రూపొందించామని తెలిపారు. అనధికారిక యాక్సెస్, సైబర్‌టాక్‌లను నిరోధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి నిమిషానికి దాదాపు ఒక మిలియన్ అభ్యర్థనలు పైసాబజార్ ఏపీఐ సిస్టమ్‌లను షీల్డ్ కఠినమైన పరిశీలన, భద్రతా ప్రమాణాలను నిర్వహిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులు ఎక్కువ అవుతున్న దృష్ట్యా సమగ్ర భద్రతా చర్యల అవసరాన్ని గుర్తిస్తుందన్నారు. ఇది వినియోగదారుల సాధికారత కోసం రూపొందించబడిందని తెలిపారు. ఇది వివిధ స్థాయిలలో డేటాను సంగ్రహించడం, పరిశీలిం చడం ద్వారా ట్రాఫిక్ విశ్లేషణను సులభతరం చేస్తుందన్నారు.

paisabazaar.com

# గాయత్రీ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ మరియు స్వాగత వేడుకలు

## –లక్ష్యాలను చేరుకోవాలంటే కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి – వీరా రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**





ఖమ్మం నగరంలోని గాయత్రీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎంబి గార్డెన్స్ వేదికగా బతుకమ్మ మరియు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల విద్యార్థినులు మహిళా అధ్యాపకులు బతుకమ్మలను పేర్చి గౌరమ్మలను పూజించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ డాన్స్ లతో హోరెత్తించారు.తదుపరి ఫ్రెషర్స్ డే వేడుకలను ప్రారంభించారు. ముందుగా ముఖ్య అతిధి ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి గాయత్రి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వీరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీలో చేరే ముందు తమ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని వాటిని సాధించేందుకు అహర్నిశలు కష్టపడాలని యువతను తప్పుదారి పట్టించే ఎన్నో అంశాలు లక్ష్యాలకు అడ్డుగా నిలిచినప్పటికీ మొక్కవోని దీక్షతో లక్ష్యం చేరేవరకు శ్రమించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసై వారి యొక్క లక్ష్యాలను మరిచి జీవితాలను పాడు చేసుకుంటున్నారని సోషల్ మీడియా మాయలో నిత్యం విహరిస్తున్నారని వీటికి తోడు మాదకద్రవ్యాలు అలవాటుతో వారి యొక్క జీవితంతో పాటు తల్లిదండ్రుల కలలను కూడా చిదిమేస్తున్నారని డిగ్రీ స్థాయిలోనే క్రమశిక్షణ గల విద్యను అభ్యసించి వారు అనుకున్నది సాధించేంతవరకు కష్టపడాలని సూచించారు.

కళాశాల డైరెక్టర్ కుటుంబరావు మాట్లాడుతూ యువత దేశానికి ఒక బలమైన వనరులని వారితోనే దేశాభివృద్ధి జరుగుతుందని అలాంటి యువత నిద్రావస్థలో ఉండటం అనేది దేశ భవిష్యత్తుకి ప్రమాదమని మీ విజయం మీ తల్లిదండ్రులకు మాత్రమే కాదు కళాశాల కు సైతం మంచి పేరు తెస్తుందని ఆ దిశగా విద్యార్థులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలియచేశారు. ఎన్ఎస్ఎస్ పిఓ జయప్రద మాట్లాడుతూగాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని ప్రతి ఏటా ఎన్నో అవార్డులను మరియు ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజేతలుగా నిలుస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలోకళాశాల చైర్మన్ వేంకటేశ్వర రావు సీతారాములు అధ్యాపకులు ఉపేందర్ భద్రం కల్పన ఉమాశంకర్ రాజేష్ నాగమణి శ్రీనివాస్ రామాంజనేయులు సురేష్ అరుణ జ్యోతి నాగమణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు





**నల్గొండ అక్షిత బ్యూరో**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గతవారం రోజులుగా విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం నాడు శంషాబాద్ విమానాశ్రయంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నిత్య దీపారాధనకు శాశ్వత దాతగా నిలిచిన దంపతులు

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ఎంతో మహిమ నిత్యం గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి నిత్య దీపారాధనకు కడారి మల్లేశం సహకారంతో దాతలుగా చెన్నవర్. ప్రకాష్ గీత దంపతులు అమ్మవారికి ఆలయంలో నిత్యం దీపం వెలిగించడానికి నూనె ఖర్చు నిమిత్తం శాశ్వత దాతగా ముందుకు వచ్చారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ఆ దంపతులకు ఎల్లవేళలా అమ్మవారి కృపా కటాక్షములు ఉండాలని గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రజా సంక్షేమమే లక్ష్యం.. ఎమెల్సీ..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు మంగళవారం శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవలకు అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



# కొత్త లిఫ్టులు మాకొద్దు ఉన్న లిఫ్ట్ లను సక్రమంగా నడిపించండి

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం వద్దని రైతుల నిరసనలు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**




చింతలపాలెం మండల కేంద్రంలోని వెల్లటూరు గ్రామం కృష్ణానది ఒడ్డున కొత్త లిఫ్టు ప్రతిపాదన కోసం టెండర్ నెంబర టీ.డి.ఆర్ 3103599 11-03-2022 ద్వారా గత ప్రభుత్వం వారు గ్రామాల రైతులను సంప్రదించకుండా చింతలపాలెం మండలంలోని వెల్లటూరు శివారు నుండి హుజుర్నగర్ వరకు నిర్మించబోయే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి సర్వే నిర్వహించారని అప్పటినుండి రెవెన్యూ అధికారులకు రైతులు ఈ ఎత్తిపోతల పథకం వద్దని దరఖాస్తు ఇస్తూ ఆ ప్రభుత్వంపై నిరసనలు రాస్తారోకో చేసి అడ్డుకున్నామని కానీ ప్రభుత్వం మారిన రైతుల తలరాత మాత్రం మారట్లేదని ఒకసారి శివగంగా ఎత్తిపోతల పథకం ద్వారా నష్టపోయి ఉన్నామని ఆ నష్టం ఇప్పటికీ కొనసాగుతుందని మళ్లీ అదే భూముల్లో ఇంకో లైన్ వేయటం బాధాకరమని ఇప్పటికే పంటలు సరిగా లేక విలవిల పోతున్న మమ్మల్ని ఇంకా నష్టపోయేలా చేస్తున్నారని ఈ ఎత్తిపోత పథకానికి మేము పూర్తిగా వ్యతిరేకమని దీనికి ఎట్టి పరిస్థితుల్లో సహకరించే లేదని ఉన్న లిఫ్టులను పైప్లైన్లు వేసేటప్పుడు కింద బెడ్ వేయకపోవడం వల్ల గోనలు క్రిందకు కృంగి సరిగ్గా మోడల్ ఆన్ చేయగానే లీకులతో నల్లా రేగడి పొలాల్లోని పంటలు దెబ్బతింటున్నాయని ఇప్పటికీ శివగంగ లిఫ్ట్ పెద్ద లైను లీకులతో నడవడం లేదని దీన్ని పట్టించుకునే నాథుడే లేడని ఇది కాక మల్ల కొత్త లైన్ అవసరం లేదని ఉన్న వాటిని సక్రమంగా నడిపించుకుంటే సరిపోతుంది అని ఎత్తిపోతల పథకాల వల్ల రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లకే లాభం చేకూర్తుందని నష్టం మాత్రం రైతులు అనుభవించాల్సి వస్తుందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అదేవిధంగా చింతలపాలెం,వెల్లటూరు,మేళ్లచెరువు,సింగారం గ్రామాల రైతులందరూ కలిసి ఈరోజు ఎమ్మార్వో సురేందర్ రెడ్డి కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త ఎత్తిపోతల పథకం కోసం భూమి నష్టపోయే రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలున్ని తల్లిదండ్రులకు అప్పగించిన బాలల హక్కుల కార్యకర్త



**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

తల్లిదండ్రుల నుండి తప్పిపోయి భువనగిరి బస్టాండ్ లో తిరుగుతున్న బాలుడు ధనుష్ (3)ను గుర్తించిన బాలల హక్కుల కార్యకర్త కొడారి వెంకటేష్, బాలున్ని చేరదీసి, పట్టణ సీఐ సురేష్ కుమార్ కు అప్పగించారు. సీఐ , జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు కు సమాచారం అందించారు. బాలునికి మాటలు రాకపోవడంతో, బాల సదనం కు పంపించాలని నిర్ణయం తీసుకున్న సమయంలోనే బాలుని తల్లిదండ్రులు గుగులోతు అనూష, మధు దంపతులు బాలున్ని వెతుక్కుంటూ పోలిస్ స్టేషన్ కు వచ్చారు. బాలుని తల్లిదండ్రులు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపురం బద్దు తండాకు చెందిన వారుగా గుర్తించారు. గత కొద్ది కాలంగా భువనగిరి ఖిలానగర్ లో కిరాయికి ఉంటూ పూల వ్యాపారం చేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం బాలున్ని, మరియు పాప ను అనూష అత్తగారికి అప్పగించి, పూలు అమ్ముతున్నారు. బాలుడు నానమ్మ దగ్గరినుండి పారిపోయి భువనగిరి బస్టాండ్ లో తిరుగుతున్న సమయంలో బాలల హక్కుల కార్యకర్త కొడారి వెంకటేష్ గుర్తించి బాలున్ని పట్టణ పోలీసులకు అప్పగించారు. ఏది ఏమైనా బాలున్ని, తల్లిదండ్రుల వద్దకు చేర్చడం తో కథ సుఖాంతం అయ్యింది. తప్పిపోయిన బాలున్ని గుర్తించి, చేరదీసి, పోలీసులకు, జిల్లా బాలల పరిరక్షణ అధికారికి సమాచారం అందించి, చివరకు తల్లిదండ్రులకు బాలున్ని అప్పగించడంతో బాలల హక్కుల కార్యకర్త వెంకటేష్ ను పలువురు అభినందించారు .



# పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బతుకమ్మ సందడి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. బతుకమ్మ నవరాత్రులను పురస్కరించుకొని మహిళా పోలీస్ సిబ్బంది అధికారులు మరియు కుటుంబం సభ్యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుక

న్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా కలిసి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో బతుకమ్మ అత్సవాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కలెక్టరేట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగినది ఇందులో డాక్టర్ కె వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన ఇబ్బందితో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆటలు ఆటలు బతుకమ్మ సంబరాలు మిన్నంటినాయి ఇందులో డిప్యూటీ డెమో అనిల్ కుమార్ జ్ఞాన సుందరి రజినీకాంత్ అర్చన సిబ్బంది పాల్గొన్నారు.



# ఐకెపి ధాన్యం కొనుగోలు స్థలం పరిశీలన

**అడవిదేవలపల్లి,అక్షిత ప్రతినిధి:-**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఎస్ఓ ఆర్ దస్రు నాయక్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం ఎంపిడివో ఎమ్ డి.మొహాసిన్ బిన్ అహ్మద్ తో కలిసీ నిర్వహించారు.వరి సన్నరకం మరియు దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన జరిపి ముందస్తు తీసుకోవాల్సిన చర్యలకై తగు సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఒపి రిజిస్టర్ పరిశీలించి వైద్య నిమిత్తం వచ్చిన వారితో వైద్యం అందించే విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో ఏపిఎం ఎమ్.శేషయ్య, సీసీ,వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.




# ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్లైన్‌లో నమోదు చేయాలి

ఆదర్శ కాలనీ గృహాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మున్సిపాల్టీ కార్యాలయంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాల ఆన్లైన్ నమోదు గురించి వివరాలను కలెక్టర్ ఆపరేటర్ ని అడిగి తెలుసుకొని పలు సలహాలు సూచనలు సూచించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్టు కింద 5 బృందాలతో హుజూర్ నగర్ మున్సిపాల్టీ లో 4 వ వార్డ్ లోని 381 గృహాలలో సర్వే నిర్వహించడం జరిగిందని వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని తెలిపారు.తదుపరి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో మున్సిపాల్టి లోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాల్టీ లో ఏమైనా త్రాగు నీరు సమస్య ఉంటే మిషన్ భగీరధ అధికారులకు తెలియపర్చి ఎక్కువ నీరు సరఫరా చేసుకోవాలని సూచించారు. అన్ని వార్డ్ లలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండ నిరంతరం శానిటేషన్, పాగింగ్ చేయాలన్నారు. యల్ ఆర్ ఎస్ దరఖాస్తులను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రతి దరఖాస్తు క్షేత్ర స్థాయి కి వెళ్ళి పరిశీలించాలని తెలిపారు.మున్సిపాల్టీలో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కి కావలసిన స్థలముని గుర్తించి మున్సిపల్ అధికారులకు అందించాలని ఆర్ డి ఓ కి సూచించారు.మున్సిపాల్టీ లో పన్నులు వసూలు చేయటంలో చాలా వెనకంజలో ఉన్నారని వేగవంతంగా పన్ను వసూలు చేయాలని చెత్త తరలించే స్వచ్ఛ ఆటోలు ఓనర్ కం డ్రైవర్ పథకమును అమలు పర్చాలని అధికారులకు సూచించారు.అనంతరం హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద ఆదర్శ కాలనీ గృహాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అవసరం అయితే ఎక్కువ మంది కూలీలను ఏర్పాటు చేసుకొని అక్టోబర్ చివరి నాటికి స్లాబ్ పోయని గృహాలకు స్లాబ్ పోయాలని సూచించారు.ప్రస్తుతం 800మంది కూలీలు, 28 సెట్ల స్లాబ్ మెటీరియల్స్ తో పని చేస్తున్నారని అక్టోబర్ చివరి నాటికి అన్ని గృహాలకు స్లాబ్ లు పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు,డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు,మున్సిపల్ కమిషనర్ యాకుబ్ పాషా, ఎఈ వినోద్ కుమార్ శానిటరి ఇన్స్ పెక్టర్ ఆశోక్,రెవిన్యూ అధికారి సాయి రెడ్డి,హౌజింగ్ డిఈ జబ్బార్ అహ్మద్, ఎఈ వెంకన్న, కాంట్రాక్టర్ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ప్రజలందరిపైదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి

సల్కునూరు సహకారసంఘం చైర్మన్ జి ఎస్ రెడ్డి

గీతాకార్మికసంఘంఉత్సవ కమిటీ కి రూ.5 వేలు విరాళం



**వేములపల్లి,అక్షితన్యూస్ :**

మండలంలోని ఆమనగల్లు గ్రామప్రజలందరిపై శ్రీకనకదుర్గమ్మచల్లని చూపు ఉండాలని సల్కునూరువ్యవసాయసహకార సంఘం చైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి అన్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో గీతకార్మికసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గదేవి ఉత్సాహవాలకు విగ్రహానికి 5000 రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భక్తిశ్రద్ధలతో గీతకార్మికులు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. దేవినవ రాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, గ్రామ ప్రజలందరికీ ముందస్తు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకిటిబిక్షం, రాము, లింగస్వామి, సైదిరెడ్డి, శీను, పాల్గొన్నారు.

# పలువురు కాంగ్రెస్ నాయకుల హర్షం

చేర్యాల అక్టోబర్ 8 అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఐనపూర్ గ్రామానికి చెందిన మేరుగు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేర్యాల పట్టణానికి చెందిన,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వీరన్నపేట గ్రామానికి చెందిన మంజె మల్లేశం లు నియమితులైనట్లు, టి పిసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి నియామక ఉత్తర్వుల పత్రాలను జారీ చేయగా, మంగళవారం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతులమిదుగా శ్రీనివాస్ గౌడ్,ఆగం రెడ్డి, మల్లేశం లకు నియమకపత్రాలను అందజేశారు. నియమకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న వారిని గుర్తించి నియమించడం సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలుపుతూ, బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి , తమ నియమకానికి సహకరించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్ల వేళలా అందుబాటులో ఉంటాం

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్, అక్షిత బ్యూరో:

మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని కొండా క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజా సంక్షేమం శ్రేయస్సే పరమావధిగా ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ముస్లిం మత పెద్దలు రామ్ నగర్ లోని కొండా క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను విన్నవించుకోగా సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్యలకు పరిష్కారం అయ్యేవిధంగ మంత్రి కొండా సురేఖ ను కలిసి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కారమయ్యే విధంగా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసింహ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి



చేర్యాల అక్టోబర్ 8 అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. చేర్యాల మండలం నాగపురి గ్రామానికి చెందిన రిటైర్డ్ పట్వారి గొట్టం నరసింహారెడ్డి సతీమణి గొట్టం సుగుణ (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించినందున, మంగళవారం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మృతురాలి భౌతిక గాయానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించినారు. ఆయన వెంట ఉన్న వారిలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి, నల్ల పోచమ్మ చైర్మన్ గుడుపు మహేష్, మండల సోషల్ మీడియా అందే నాని బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు కర్నా సంతోష్ రెడ్డి, దొంగల లింగారెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్ట్ గణేష్ తివారి, సిరిమల నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు బాబు తదితరులు ఉన్నారు.

# ఏఎంసీ మాజీ డైరెక్టర్ మృతి

## పాపారావు కుటుంబ సభ్యులకు భాస్కర్ రావు పరామర్శ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసీ)మాజీ డైరెక్టర్ కట్టెబోయిన పాపారావు మృతి చెందారు. గత కొద్దిరోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదారాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ పాపారావు మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రజల సందర్శనార్థం మిర్యాలగూడ నియోజకవర్గంలోని గూడూరు గ్రామంలో ఉంచబడిన పాపారావు భౌతిక కాయాన్ని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు సందర్శించారు. ఆయన భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ విజయసింహా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, హాతీరాం నాయక్, కంపసాటి శ్రీనివాస్, మధుసూధన్, వినోద్ నాయక్, గిరి, రవి, మేక రాంబాబు,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి నియంత్రణ మాదకద్రవ్యాల నిషేధంపై కళా ప్రదర్శన



సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట మండలం లో హనుమాన్ నాయక్ తండ తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా వేముల శ్రవణ్ కళాబృందంచే యువత మత్తు పదార్థాలకు మత్తు పానీయాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడి చెడు మార్గాన వెళ్ళొద్దంటూ కళారూపాల ద్వారా ప్రజలకు యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు కళాకారులు టీం లీడర్ వేముల శ్రవణ్ ,గంట బిక్షపతి రాములు, లక్ష్మణ్, నాగలక్ష్మి ప్రియదర్శిని ,ప్రియాంక ,ఇంద్రజ పాల్గొన్నారు.

# అన్ని పండుగల్లో బతుకమ్మ ఎంతో ప్రాముఖ్యమైంది.. డిఎం హెచ్ ఓ డా.మురళీధర్

మరిపెడ అక్షిత ప్రతినిధి:-

తెలంగాణలో అన్ని పండుగల్లో బతుకమ్మ ఎంతో ప్రాముఖ్యమైందని డిఎం హెచ్ ఓ డా.మురళీధర్ అన్నారు.మరిపెడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారి గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డా.మురళి దర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది తో కలిసి బతుకమ్మ ఆట పాటలలో పాల్గొన్నారు.మహిలల్లో చైతన్యం పెరిగి అందరూ కలసిమెలసి ఆనందంగా ఉండటానికి ఈ పండుగ దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో డీపీహెచ్ న్ మంగమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సుపర్వైసర్లు సుదర్శన్, లక్ష్మి, మాధవి, స్టాఫ్ నర్స్ లు , ఆశాలు పాల్గొన్నారు



# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా కుర్ర గోపి యాదవ్

## నియామకం నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మంగళవారం కుర్ర గోపి యాదవ్ నియామక ఉత్తర్వులను జారీ చేసి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అతి చిన్న వయస్సులో వికలాంగుల హక్కుల కై అనేక పోరాటాలు చేసిన కుర్ర గోపి యాదవ్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షుని స్థాయి నుంచి సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా నేడు ఉద్యమాల ఖిల్లా నల్గొండ జిల్లా ఇంచార్జ్ గా నియమితులవడం శుభపరిణామం అని, కుర్ర గోపి యాదవ్ సేవలను రాష్ట్ర కమిటీ గుర్తించి త్వరలో మరింత ఉన్నతమైన అవకాశాలు కల్పిస్తామని వికలాంగుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో కుర్ర గోపి యాదవ్ పాత్ర కీలకమైనదని త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగా పెద్ద ఎత్తున నిర్వహించబోయే నిరసన కార్యక్రమంలోనూ కుర్ర గోపి యాదవ్ ప్రముఖ భూమిక పోషించే విధంగా ఆయనకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన నక్క గణేష్

## - రామన్నపేట వాడికి సీటు రావడం హర్షణీయం

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**





మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన నక్క గణేష్ నీట్ ఫలితాలలో సంగారెడ్డి లోని ఎమ్మెన్నార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ కాలేజీలో ప్రభుత్వ సీటు సాధించాడు. సాధారణ నిరుపేద పరిస్థితిలో అనేక సవాళ్లు దాటుకుని నక్క గణేష్ అత్యంత ప్రతిష్టాత్మక కళాశాలలో సీటు సాధించి తోటి విద్యార్థులకు ఒక స్ఫూర్తిగా నిలిచాడు. ప్రజ్ఞ పాటవాలు ఎవరి సొత్తు కాదని కృషితో ఎలాంటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చు అని విషయాన్ని నిరూపించాడని గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అద్భుతమైన టాలెంట్ ఉండి ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు తల్లిదండ్రులుగా తమకు అత్యంత సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తుందని తల్లిదండ్రులు నక్క లక్ష్మమ్మ, రామ నరసయ్య అన్నారు. భవిష్యత్తులో వైద్యరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యాభ్యాసం మొదటి నాలుగు సంవత్సరాలు రామన్నపేట లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, ఐదవ సంవత్సరం జనంపల్లి ప్రైమరీ స్కూల్లో, ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు తుంగతుర్తి గురుకుల పాఠశాలలో, ఇంటర్మీడియట్ సర్వేలు గురుకుల కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు జనంపల్లి గ్రామ పెద్దలు మరియు బంధువులు నక్క యాదయ్య, నక్క నరేందర్, నక్క అంజయ్య, నక్క ప్రవీణ్, తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఉత్తమ సేవా పురస్కారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ పురస్కారం స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ దివ్యమూర్తికి రావడం జరిగింది. ఈ పురస్కారాన్ని డాక్టర్ దివ్యమూర్తి నేలకొండపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బాలిన చలపతిరావు చేతులమీదుగా తీసుకోవడం జరిగింది.తదనంతరం డాక్టర్ దివ్య మూర్తిని ఎంఈఓ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 49 అవార్డులు వచ్చాయని, 80 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది షేక్ మీరా పుష్పావతి షహనాద్ సూరేపల్లి జ్ఞానరత్నం అభిమానుల సంఘం సలహాదారులు పసుమర్తి గురునాథం కట్టెకోల కృష్ణయ్య గౌడ్ మరికంటి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన సయ్యద్ గోరిమియా కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వల్లాల సుధాకర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యంను మరియు 15 కిలోల వంటనూనెను అందించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గోధుమల రాములు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం 10 కిలోల వంట నూనె అందించారు. ఈ కార్యక్రమంలో కుక్కల రంజిత్ యాదవ్, బాధిత కుటుంబ సభ్యులు సయ్యద్ మహబూబ్ బాషా, మైనుద్దీన్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, గ్రామస్తులు జయపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, చోటే మైనుద్దీన్ పాల్గొన్నారు.

# శ్రీదేవి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన

**చేర్యాల అక్టోబర్ 8 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ శ్రీశబరిగిరీశ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా, 6వ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మహిళలకొరకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 81 మంది మహిళలు పాల్గొని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అనంతరం సోమవారం రోజున శాకాంబరీ అలంకరణలో ఉపయోగించిన కూరగాయలతో తయారు చేసిన మహాన్నప్రసాదాన్ని వితరణ చేశారని ట్రస్టు శాశ్వత అధ్యక్షులు శ్రీ తాటి పెల్లి ఆంజనేయులు తెలిపారు.



# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గాంధీనగర్ -2 స్లమ్ లో నవ చైతన్య ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవలకు కమిటీ వారి ఆహ్వానం మేరకు అన్నదానం ప్రత్యేక పూజ కార్యక్రమం కు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమం లో రవి, కృష్ణ, రాజు కుమార్, ప్రశాంత్, ఎల్లస్వామి, సాగర్, తిరుపతి, సైదులు,కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పైపులైను నూతన నిర్మాణం చేపట్టాలని వినతి.. టీచర్స్ కాలనీ వాసులు

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 2 లో రోడ్లు మరియు భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నూతన నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు బి.యన్ రెడ్డి నగర్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని కోరడంతో అట్టి రోడ్డును మంగళవారం కాలనీ సభ్యులతో కలసి పర్యవేక్షించడం జరిగింది మరియు అలాగే బర్రెల షేడ్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పలుమార్లు చెప్పినా యజమానులు పట్టించుకోవడంలేదని మురుగునీరు, పెండ మరియు వాటి వ్యర్థ పదార్థాలు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నింపడంతో తీవ్ర దుర్వాసన మరియు దోమలు వస్తున్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.స్పందించిన కార్పొరేటర్ తక్షణమే సంబంధిత రోడ్డు మరియు భూగర్భ డ్రైనేజ్ పనులు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని త్వరలోనే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది మరియు బర్రెల షెడ్ యజమానితో మాట్లాడటం జరిగింది కాలనీ సభ్యులకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని శుభ్రతగా ఉంచుకునే బాధ్యత తీసుకోవాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, టీచర్స్ కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు శివ ముదిరాజ్, టీచర్స్ కాలనీ పేస్ 3 అధ్యక్షులు సాయి రెడ్డి, మరియు ఉపాధ్యాయుల మోర్చ కన్వీనర్ భూపాల్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి యూత్ దుర్గాదేవి వద్ద సామూహిక అన్న ప్రసాద వితరణ

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని తుమ్మాయిగడ్డ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సామూహిక అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు మూడువేల మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ అన్న ప్రసాద వితరణకు సహాయ సహకారాలు అందించిన దాతలను పలువురు ప్రశంసించారు.

# పాలేరు జలాశయంలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇందిరమ్మ రాజ్యంలో కులవృత్తులను ప్రోత్సహించేం దుకు ప్రభు త్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను అనేక చెరువులలో కుంటలలో విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పర్యటించి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక చెరువులు, కుంటల, నీటి వనరులలో కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్నామని అన్నారు.జలాశయం సామర్థ్యం మేర మరో 5 లక్షల చేప పిల్లలు, రొయ్య పిల్లలు విడుదల చేయాలని స్థానిక మత్స్యకారులు కోరారని, వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తూ పూర్తి సామర్థ్యం మేర జలాశయంలో చేప పిల్లలు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల్లో మత్స్యకారులు వినియోగించే వలలు, తెప్పలు కొట్టుకొని పోయాయని, వరదల వల్ల నష్టం జరిగిన మత్స్యకారులకు త్వరలోనే ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, మత్స్యకారులను ఆదుకోవడంలో యుద్ధ ప్రాతిపదికన పని చేస్తామని అన్నారు. పేదల ముఖంలో నవ్వు చూడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు కట్టిన రివాల్వింగ్ ఫండ్ విడుదల జరిగేలా చూస్తానని అన్నారు. రేకుల షెడ్డులో చేప పిల్లలు అమ్ముతున్నారని, హైవే పక్కన షాప్ పెట్టుకుంటామని కోరారని, దానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తానని మంత్రి తెలిపారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు కొంత పరిహారం అందించామని, నదీ ప్రవాహం సమీపంలో ఉన్న ప్రజలు మరోచోట ఇల్లు కట్టుకుంటామని కోరారని, మరో చోట ఇండ్ల స్థలం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంలో ఉందని, దీనిలో 7 లక్షల చేప పిల్లల విడుదల చేశామని అన్నారు. జలాశయంలో మరో 6 లక్షల చేప పిల్లలు విడుదల చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారని, చేప పిల్లలతో పాటు రొయ్యలు కూడా విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జిలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రివాల్వింగ్ ఫండ్ అంశం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, మత్స్య శాఖ ఉప సంచాలకులు ఆర్. లక్ష్మీ నారాయణ, ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్య సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండగకు ప్రత్యేక బస్సులు

## ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం: డి ఎం జాకీర్ హుస్సేన్

**సంగారెడ్డి అక్టోబర్ 08 అక్షిత బ్యూరో:**

లింగంపల్లి బస్టాప్ వద్ద జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వచ్చి ప్రత్యేక బస్సులను పర్యవేక్షిస్తున్న సందర్భంగా డిఎం జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, నారాయణఖేడ్, పిట్లం, బిచ్కుంద, సంగారెడ్డి, మెదక్, జహీరాబాద్, బీదర్, హౌరద్, హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికుల కొరకు లింగంపల్లి బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులో ప్రయాణించేందుకు బస్టాండుకు వచ్చిన ప్రయాణికులకు ప్రతిక్షణం బస్టాపు వద్ద నిలబడి బస్సులో వెళ్లే ప్రయాణికులకు ఎక్కడికి వెళు న్నారని, అడిగి ఆ బస్సుల్లో గమ్యస్థానాలు చేరుకునే విధంగా పర్యవేక్షిస్తునమన్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళ్లకుండా సురక్షితమైన ప్రయాణం చేసేందుకు తమ గమ్యస్థానాలు సురక్షితంగా చేరేందుకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏడీసీలు వీరప్ప, వెంకన్న, మొగులయ్య, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.

# కాలవలో పడి గల్లాంతైన అంగన్వాడి టీచర్ మృతదేహం లభ్యం

**వేములపల్లి,అక్షితన్యూస్:**

వేములపలి మండలంరావువారిగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ పి అనూష ఈ నెల 5 న కామేపల్లి అంగన్వాడీ కేంద్రం లో విధులు ముగిం చుకొని తన భర్త తో కలిసి ద్విచక్రవాహనం పై తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి నాగార్జున సాగర్ ఎడమకాలువలో పడిగల్లంతాయింది. ఈ ప్రమాదం నుంచి ఆమె భర్త బయటపడడం జరిగింది.అనూష తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు పర్యవేక్షణ లో అనూష మృతదేహంలభ్యం కాకపోవడంతో గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని మంగళవారం సూర్యాపేట జిల్లా గరుడేపల్లి మండలం పొనుగోడు చెరువులో కనుగొన్నన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

